కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసరావుకు డి.లిట్ ప్రదానం



హైదరాబాద్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావుకు ప్రతిష్ఠాత్మక డి.లిట్ లభించింది. భారతీయ భాషలకు, సాహిత్యానికి విశేష సేవలందించినందుకు, అకాడమీని అభివృద్ధి పథంలో నడిపినందుకు గాను ఈ డిగ్రీ ప్రదానం చేస్తున్నట్లు మహేంద్రకర్మ విశ్వవిద్యాలయం ప్రకటించింది. ఛత్తీస్‌గఢ్ జగదల్పూరులోని ఈ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, శ్రీనివాసరావుకు డి.లిట్ ప్రదానం చేశారు.

అన్ని పార్టీలు బీసీలకు 9 ఎంపీ సీట్లు కేటాయించాలి


సమావేశంలో అభివాదం చేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

బర్కత్‌పుర, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 9 ఎంపీ సీట్లు కేటాయించాలని, లేదంటే ఆ పార్టీల భరతం పడతామని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ జనగణనలో కులాల వారీగా బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం గత బడ్జెట్‌లో 2 వేలా 150 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించి బీసీలకు అన్యాయం చేసిందన్నారు. 75 కోట్ల బీసీ జనాభాకు ఆ నిధులు ఏ మూలకు సరిపోవని అన్నారు. దేశంలో బీసీ యువజన సంఘాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే కర్ణాటక, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి, యూపీ, బిహార్ రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేశామని మిగతా రాష్ట్రాల కమిటీలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జాతీయస్థాయిలో ఫీజురీయింబర్స్‌మెంట్ స్కీమ్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు నీల వెంకటేష్, సుధాకర్ ముదిరాజ్, రామకృష్ణ, కృష్ణయాదవ్ పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న మేడి పాపయ్య మాదిగ

మాదిగలకు మూడు ఎంపీ స్థానాలను కేటాయించాలి

బర్కత్‌పుర, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఎన్నికల్లో మూడు ఎంపీ స్థానాలను మాదిగలకు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ డిమాండ్ చేశారు. వరంగల్, నాగర్‌కర్నూల్, పెద్దపల్లి స్థానాలను అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మాదిగ యువసేన రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. యువసేన రాష్ట్ర కో-ఆర్డినేటర్ మంచాల యాదగిరి మాదిగ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన పాపయ్య మాట్లాడుతూ ఎంపీ స్థానాల సాధనకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు పులిజాల గెల్వయ్య, యాదయ్య, మేడి రమణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

క్రాఫ్ట్ టీచర్ పోస్టులను భర్తీ చేయాలి: యాదస్వామి

హైదరాబాద్ సిటీ, మార్చి5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న క్రాఫ్ట్ టీచర్, క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ క్రాఫ్ట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తిప్పారపు యాదస్వామి సీఎంను కోరారు. రాష్ట్రంలో గత 30ఏళ్లలో 9సార్లు జరిగిన డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో ఒక్కసారి కూడా క్రాఫ్ట్ టీచర్ లేదా ఇన్‌స్ట్రక్టర్ పోస్టులను ప్రకటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లోనైనా క్రాఫ్ట్ టీచర్, క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులను ప్రకటించి, నిరుద్యోగ క్రాఫ్ట్ టీచర్లను ఆదుకోవాలని సీఎంకు ప్రజాభవన్‌లో విజ్ఞప్తి చేశారు.

మహా శివరాత్రి సందర్భంగా...
ఏడుపాయలకు 113 ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

చాదర్‌ఘాట్. మార్చి 5(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రిని పురస్కరించుకుని ఆర్టీసీ హైదరాబాద్ సిటీ రీజియన్ సీబీఎస్ నుంచి ఏడుపాయలకు 113 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు రీజినల్ మేనేజర్ వరప్రసాద్ తెలిపారు. ఈనెల 7 నుంచి 11వతేదీ వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆయన వివరించారు. 7వ తేదీన 8 బస్సులు, 8న 20 బస్సులు, 9న 40 బస్సులు, 10న 40 బస్సులు, 11న 5 బస్సులను నడపడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. ఏడుపాయలకు వెళ్లే భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

టైప్ రైటింగ్, షార్ట్‌హ్యాండ్ పరీక్షా ఫలితాలు విడుదల

- 7వ తేదీలోగా రీ వాల్యుయేషన్‌కు అవకాశం

కుషాయిగూడ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి బోర్డు (ఎస్‌బీటీఈటీ) ఆధ్వర్యంలో గత జనవరిలో నిర్వహించిన టైప్ రైటింగ్, షార్ట్‌హ్యాండ్ పరీక్షల ఫలితాలు సోమవారం రాత్రి విడుదలయ్యాయి. అభ్యర్థులు ఎస్‌బీటీఈటీ.తెలంగాణ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఫలితాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అదేవిధంగా రీ వాల్యుయేషన్, ఆన్సర్ షీట్ కాపీలు కావాల్సిన వారు ఈ నెల 7లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌బీటీఈటీ సెక్రటరీ పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాధానపత్రాల నకలు కోసం ఒక్కో సబ్జెక్టుకు రూ.100, రీ వాల్యుయేషన్ కోసం సబ్జెక్టుకు రూ.750 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. కాగా, జూన్‌లో నిర్వహించే టైప్ రైటింగ్/షార్ట్‌హ్యాండ్ పరీక్షల కోసం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు.

అర్ధరాత్రి తర్వాత తీవ్ర శబ్దకాలుష్యంపై పిటిషన్

హైదరాబాద్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ తాడ్‌బండ్ ప్రాంతంలో బంటియా గార్డెన్స్, ఇంపీరియల్ గార్డెన్స్ ఫంక్షన్ హాళ్ల ద్వారా అర్ధరాత్రి 12 తర్వాత కూడా తీవ్రమైన శబ్దకాలుష్యం జరుగుతోందని మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్‌కు చెందిన అడిషనల్ చీఫ్ ఇంజినీర్ జే సతీశ్ భరద్వాజ హైకోర్టుకు లేఖరాశారు. ఈ లేఖను సుమోటోగా స్వీకరించిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ ధర్మాసనం.. ఈ వ్యవహారంపై వివరాలు తెలియజేయాలని అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్‌కు మంగళవారం ఆదేశాలు జారీచేసింది. అలాగే ఈ పిటిషన్‌లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డును ఇంప్లీడ్ చేస్తూ ఉత్తర్వులిచ్చింది. కేవలం రూ.10 వేలు జరిమానా వేసి వదిలేస్తే పరిస్థితులు ఏమీ మారవని ధర్మాసనం వ్యాఖ్యానించింది. శబ్దకాలుష్య నియంత్రణకు 2010లో జారీచేసిన జీవో నం.170 నిబంధనలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని.. పదోతరగతి పరీక్షలు ఉన్న నేపథ్యంలో చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశాలు జారీచేసింది. తదుపరి విచారణ ఈ నెల 7కు వాయిదా వేసింది.

వాటర్‌ప్లాంట్ల జలచౌర్యంపై పిటిషన్..

ప్రభుత్వ అండర్‌గ్రౌండ్ వాటర్ పైప్‌లైన్ నుంచి వాటర్‌ప్లాంట్ యజమానులు నీటిని చోరీ చేస్తున్నారని పేర్కొంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. కాచిగూడ శ్మశానవాటిక వద్ద శిల్పా వాటర్‌ప్లాంట్ యజమానులు ప్రభుత్వ పైప్‌లైన్ నుంచి నీటిని చోరీచేస్తున్నారని ఉస్మాన్‌గంజ్‌కు చెందిన మొహమ్మద్ సల్మాన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనికి రిజిస్ట్రీ నంబర్ ఇవ్వకపోవడంతో రెగ్యులర్ నంబర్ ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. వాటర్‌ప్లాంట్ యజమానులు సహా మున్సిపల్, జీహెచ్ఎంసీ, నీటిపారుదల, పోలీసుశాఖలు, జిల్లా కలెక్టర్‌కు వివరణ ఇవ్వాలని నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణ నాలుగువారాలకు వాయిదాపడింది.


మాదాపూర్‌లోని మైండ్‌స్పేస్ బిజినెస్ పార్కులో 'మైండ్‌స్పేస్ పవర్‌టాక్స్' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న భారత మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్


ఎర్రగడ్డలో జరిగిన వేడుకల్లో సినీ నటి ఢిల్లీ రాజేశ్వరి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ అనంతలక్ష్మి, విజయలక్ష్మి, ఇతర ప్రముఖులు


ప్రేమ్‌నగర్ అంబేద్కర్ భవన్‌లో కేక్ కట్ చేస్తున్న నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన అధికారి ఖుష్బుగుప్తా, యూసీడీ పీఓ ఆశ


మాట్లాడుతున్న ఫిలింనగర్ 18బస్తీల అధ్యక్షుడు మామిడి నర్సింగరావు

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

- మహిళా దినోత్సవాల్లో నేతలు, ప్రముఖులు

ఎర్రగడ్డ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఎర్రగడ్డలోని రాయల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మహిళా ప్రముఖులు మాట్లాడుతూ నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. మల్లాది తరలిక కూచిపూడి నాట్యం అలరించింది. కార్యక్రమంలో సినీ నటి ఢిల్లీ రాజేశ్వరి, అరుంధతి వనిత వేది క మహిళా కమిటీ అధ్యక్షురాలు డాక్టర్ విజయలక్ష్మి, ఆధ్యాత్మికవేత్త డాక్టర్ అనంతలక్ష్మి, ఓ మ్యాగజిన్ నిర్వాకురాలు పద్మిని ప్రియదర్శిని, డాక్టర్ వాగ్దేవి, రుక్మిణి, అడ్వకేట్ దుర్గా ప్రసన్న, శ్యామల, గుడిపాటి పద్మజ, గూడూరి విజయలక్ష్మితో పాటు సుమారు 500 మంది మహిళలు పాల్గొన్నారు.

● పంజాగుట్ట: పంజాగుట్ట మహిళా సమాఖ్య, ప్రేమ్ నగర్ మహిళా మండలి ఆధ్వర్యంలో మంగళవారం ప్రేమ్‌నగర్ అంబేద్కర్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి ఖుష్బు గుప్తా, జీహెచ్ఎంసీ సర్కిల్ 18అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్టు అధికారి ఆశ, సెయింట్ క్రిస్టఫర్ కాన్వెంట్ హైస్కూల్ ఫౌండర్ డాక్టర్ మైకేల్ బ్రిగేడ్, పాల్గొని కేక్ కట్ చేశారు. మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్న వారికి ఉత్తమ మహిళా అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మధురవేణి, ప్రధాన కార్యదర్శి సునీత, ప్రేమ్ నగర్ మహిళా మండలి అధ్యక్షురాలు బాలమణి, జ్యోతి, లత, పద్మ, శారద, లక్ష్మి పాల్గొన్నారు.

● బంజారాహిల్స్: ఫిలింనగర్‌లో సోమవారం నిర్వహించిన మహిళా దినోత్సవంలో ఫిలింనగర్ 18బస్తీల అధ్యక్షుడు మామిడి నర్సింగరావు పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయ న అన్నారు. కార్యక్రమంలో యూసీ డీ ప్రాజెక్ట్ అధికారి ఆశా, మెడికల్ అధికారి డాక్టర్ యాస్మిన్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

వాటర్‌బోర్డు ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

హైదరాబాద్ సిటీ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వాటర్‌బోర్డు ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రి, వాటర్‌బోర్డు ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన మెడికల్ క్యాంప్‌ను ఎండీ సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 140మందికి పైగా మహిళా ఉద్యోగులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. వీరికి బీపీ, షుగర్, ఈసీజీ, ఎముక, కంటి చూపు, దంత తదితర పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కిమ్స్ ఆస్పత్రి వైద్యుడు డా.శశిధర్ రెడ్డి, క్యాంపు కో ఆర్డినేటర్ సురేష్, బోర్డు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో వైద్యులు, మహిళా ఉద్యోగులు

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నిమ్స్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ

పంజాగుట్ట, మార్చి 5(ఆంధ్రజ్యోతి): వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి రహదారుల పక్కన చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని నిమ్స్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంచుకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంజాగుట్ట ప్రధాన రహదారిలో నిమ్స్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఫౌండేషన్ చైర్మన్ మంచుకొండ ప్రకాశం, నిమ్స్ డిప్యూటీ ఎంఎస్ డాక్టర్ కృష్ణారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్లు రవికుమార్, సురేందర్, వరుణ్ కుమార్, అరుణ్ కుమార్, కో ఆర్డినేటర్ శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కోటిరెడ్డికి ఎక్సలెంట్ అవార్డు


అన్నెం కోటిరెడ్డికి ఎక్సలెంట్ అవార్డును అందజేస్తున్న కానాల పుల్లారెడ్డి

ఎర్రగడ్డ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డకు చెందిన అన్నెం కోటిరెడ్డికి లయన్స్ క్లబ్ - 2023 ఎక్సలెంట్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా అన్నెం కోటిరెడ్డి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈమధ్య జరిగిన హార్మోని రీజినల్ కాన్ఫరెన్స్ సభలో తనకు కానాల పుల్లారెడ్డి లయన్స్ క్లబ్-2023 ఎక్సలెంట్ అవార్డును అందజేశారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో తాను చేస్తున్న సేవలను గుర్తించి తనకు ఈ అవార్డు అందజేశారని చెప్పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు వేమూరి లక్ష్మి, రామకృష్ణారెడ్డి, పీసీ ఓబుల్ రెడ్డి, సరస్వతి, రమణారెడ్డి పాల్గొన్నారు.

ఆక్రమణల కూల్చివేత


సైట్-3లో ఎక్స్‌కవేటర్‌తో ఆక్రమణలను కూల్చివేస్తున్న సిబ్బంది

బోరబండ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): రోడ్డు, ఫుట్ పాత్‌లు ఆక్రమించి వ్యాపారాలు చేస్తూ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కల్గిస్తే చర్యలు తప్పవని టౌన్ ప్లానింగ్ ఏసీపీ రాణి హెచ్చరించారు. సైట్-3 ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారులు, ట్రాఫిక్ అధికారులు కలిసి ఆక్రమణలను తొలగించారు. ఈసందర్భంగా స్థానికులకు అధికారులకు స్వల్ప వివాదం జరిగింది. టౌన్ ప్లానింగ్ ఏసీపీ రాణి మాట్లాడుతు రోడ్డు, ఫుట్‌పాత్ ఆక్రమణలతో ప్రజా రవాణ వ్యవస్థకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఆక్రమణల తొలగింపులకు స్థానికులు సహకరించాలని, అధికారులపై దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కూల్చివేతల్లో టౌన్ ప్లానింగ్ సి బ్బంది, ట్రాఫిక్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో మహిళలకు సముచిత స్థానం


మహమ్మద్ అజారుద్దీన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మహిళలు

ఎర్రగడ్డ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌లో మహిళలకు ప్రత్యేక సముచిత స్థానం ఉంటుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. మంగళవారం ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడల రవిగౌడ్ ఆధ్వర్యంలో పలువురు మహిళలు మహమ్మద్ అజారుద్దీన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళాభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రస్తుతం మహిళల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ మోసిన్ ఖురేషి, రమేష్ నాయక్, గణేష్, మొహమ్మద్ కాజా పాషా, పార్టీలో చేరిన వారిలో యాకమ్మ, రాజమణి, వాణి, సుధా, సుజాత, కుమారి, ఉమా, వరమ్మ, యాదమ్మ, రేఖ తదితరులు ఉన్నారు.

మీ పార్సిల్‌లో డ్రగ్స్ ఉన్నాయని ఆన్‌లైన్ మోసం

యుసుఫ్‌గూడ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): మీ ఆధార్ కార్డుతో పార్సిల్ బుక్ చేశారు... దాంట్లో డ్రగ్స్ ఉన్నాయి... విచారణ చేస్తున్నామని చెబుతూ.. ఆన్‌లైన్‌లో డబ్బులు పంపమని మోసానికి పాల్పడిన ఘటనపై మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధురానగర్ మల్లారెడ్డి టవర్స్‌లో నివాసముండే అత్తాడ కిశోర్‌కు ఫిబ్రవరి 7వ తేదీ ఉదదయం 8గంటల సమయంలో ఫోన్ వచ్చింది. ఫెడెక్స్ కొరియర్ ఆఫీసు నుంచి మాట్లాడుతున్నానని, మీ ఆధార్ కార్డుతో ముంబాయి నుంచి తైవాన్‌కు పార్సిల్ బుక్ అయింది. ఐతే ఆ పార్సిల్‌ను కస్టమ్స్ అధికారులు బ్లాక్ చేశారని, దానిలో డ్రగ్స్, నాలుగు పాస్‌పోర్టులు, మూడు సిమ్ కార్డులు ఉన్నాయని చెప్పి దీని విషయమై ముంబాయి క్రైమ్ బ్రాంచ్ వారు మాట్లాడతారని స్కైప్ కాల్ కలిపాడు. ఆ స్కైప్‌లోని వ్యక్తి కస్టమ్స్ అధికారిలా విచారణ జరిపినట్టు మాట్లాడుతూ కిశోర్ అకౌంట్ నెంబరు, పాన్‌కార్డు నంబర్ అడిగాడు. అనంతరం ఆ వ్యక్తి ఒక అకౌంట్ నెంబరు చెప్పి ఆ అకౌంట్‌లో రూ. 55 వేలు ట్రాన్స్‌ఫర్ చేయమని చెప్పాడు. దీంతో కిశోర్ ఆ అకౌంట్‌కు నగదు ట్రాన్స్‌ఫర్ చేశాడు. తర్వాత అది ట్రాప్‌చేసిన ఫోన్‌కాల్ అని తెలుసుకొని మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కుర్చీతాతపై మరోసారి ఫిర్యాదు

యుసుఫ్‌గూడ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): కుర్చీతాత తమపై బూతులు తిడుతూ యూట్యూబ్‌లో పెడుతున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని యూట్యూబ్ స్టార్ స్వాతినాయుడు, వైజాగ్ సత్యలు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రహ్మత్‌నగర్‌కు చెందిన కాలా పాషా అలియాస్ కుర్చీతాత యూట్యూబ్‌లు, సినిమాల్లో నటిస్తుంటాడు. ఇటీవల మహేష్‌బాబు సినిమాలోని కుర్చీ పాట ద్వారా ఫేమస్ అయ్యాడు. ఐతే యూట్యూబ్ షార్ట్ ఫిల్మ్ తీసే స్వాతి నాయుడు, వైజాగ్ సత్యతో గతంలో సన్నిహితంగా ఉండేవాడు. అతని ప్రవర్తన నచ్చక వారు కుర్చీతాతను దూరం పెట్టారు. దీంతో వారిని తీవ్ర దుర్భాషలాడడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా రాజీ కుదుర్చుకుని మళ్లీ అలా తిట్టనని చెప్పాడు. కానీ తన తీరు మార్చుకోకుండా మళ్లీ బూతులు తిడుతూ యూట్యూబ్‌లో పెట్టడం, సినిమా, రాజకీయ ప్రముఖులపై కూడా ఇష్టాను సారంగా మాట్లాడుతూ యూట్యుబ్‌లో పెడుతున్నాడు, దీంతో వైజాగ్ సత్య, స్వాతి నాయుడు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ఘటనల్లో టీవీ, బైక్ చోరీ

యుసుఫ్‌గూడ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): వేర్వేరు ఘటనల్లో హాస్టల్‌లోని టీవీతో పాటు పార్కు చేసిన బైక్‌ను దొంగలు తీసుకుకెళ్లారు. బి.రజిని అనే మహిళ మధురానగర్‌లో గాయత్రీ బాయ్స్ హాస్టల్ నిర్వహిస్తోంది. ఈనెల 4వ తేదీన 3 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి హాస్టల్‌లో ప్రవేశించి 32 ఇన్‌చుల టీవీ రిమోట్‌తో సహా తీసుకెళ్లాడు. సీసీ కెమెరాలో చూడగా ఓ వ్యక్తి స్కూటీలో వాటిని తీసుకెళ్లాడు. అతను ముఖానికి మంకీక్యాప్ వేసుకొని ఉన్నాడని హాస్టల్ నిర్వాహకురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంగళరావునగర్‌లో నివాసముండే రాయుడి శ్రీనివాసరావు ప్రవేట్ సంస్థలో పని చేసి రిటైర్ అయ్యాడు. ఈనెల 4న సాయంత్రం 8గంటలకు తన ద్విచక్రవాహనంపై సత్యం ఫుడ్ బేవరేజి వద్దకు వెళ్లి పార్కుచేసి లోపలికి వెళ్లొచ్చేలోపు ద్విచక్రవాహనం కనిపించలేదు. వెంటనే మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ఘటనల్లో నలుగురి అరెస్ట్, రిమాండ్

బోరబండ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వేర్వేరుగా జరిగిన కత్తిపోట్ల ఘటనలో పోలీసులు నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. సీఐ ఎస్వీ వీరశేఖర్ వివరాల ప్రకారం.. ఎర్రగడ్డ రైతు బజార్ వద్ద పండ్ల వ్యాపారి నబీపై అప్రోచ్, గౌస్ కత్తితో దాడి చేశారు. వీరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బాబా సైలని నగరకు చెందిన రాజు రాగూర్ జయప్రకాష్ శర్మ, బంధువులైన చందన్ సంతోషలపై పేపర్ బ్లేడ్‌తో దాడి చేశారు. వీరిని కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

అంబేద్కర్ వర్సిటీ, రాంరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ మధ్య అవగాహన ఒప్పందం

హైదరాబాద్ సిటీ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, ప్రొఫెసర్ జి.రాంరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ మధ్య మంగళవారం అవగాహన ఒప్పందం కుదిరింది. ఈమేరకు వర్సిటీ వైస్ చాన్స్‌లర్, ప్రొఫెసర్ కె.సీతారామరావు సమక్షంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఏవీఆర్.ఎన్ రెడ్డి, రాంరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి ప్రొఫెసర్ జి.హరగోపాల్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. అంబేద్కర్ వర్సిటీ వ్యవస్థాపక వైస్ చాన్స్‌లర్‌గా కొనసాగిన ప్రొఫెసర్ రాంరెడ్డి ఆశయాలను భవిష్యత్ తరాలకు చేరేలా, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉపయోగపడేలా ఏటా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అనంతరం ట్రస్ట్ తరపున రూ. 11,50,000 లక్షల చెక్కును రిజిస్ట్రార్‌కు అందజేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డైరెక్టర్ (అకడమిక్) జి.పుష్ప చక్రపాణి, డైరెక్టర్ (అకడమిక్), సుధారాణి, ప్రొఫెసర్. జి.రాంరెడ్డి కుమార్తె జ్యోతి, మాజీ ప్రొఫెసర్లు ఘంటా చక్రపాణి, వెంకటయ్య, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని కేసీఆర్ గుర్తుచేసింది అందుకోసమే!

హైదరాబాద్, మార్చి5 (ఆంధ్రజ్యోతి): నిజాయితీగా, అంకితభావంతో ఉన్నందుకే తమ పార్టీని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ గుర్తు చేశారని టీడీపీ పొలిట్‌బ్యూరోసభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింలు వ్యాఖ్యానించారు. టీడీపీ ఎమ్మెల్యేలు 15మందిని గతంలో బీఆర్ఎస్‌లోకి తీసుకున్న కేసీఆర్, ఈరోజు తెలుగుదేశం పార్టీని చూసి నేర్చుకోవాలని అంటున్నారు. 20ఏళ్లుగా అధికారంలో లేకున్నా పార్టీలో కొనసాగుతున్న కార్యకర్తలను చూసి కేసీఆర్ నేర్చుకోమన్నారేమో! అని బక్కని అభిప్రాయపడ్డారు. మంగళవారం ఎన్టీఆర్ భవన్‌లో వెలివెల దుర్గారావు అధ్యక్షతన టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం 63 మంది కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేసింది. నన్నూరి నర్సిరెడ్డి, బండి పుల్లయ్య, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

'నాణ్యమైన విద్యను అందించడమే ఎన్ఈపీ-2020 లక్ష్యం'

హైదరాబాద్ సిటీ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): నాణ్యమైన విద్యను అందించడమే ఎన్ఈపీ-2020 లక్ష్యమని భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ మాజీ ఓ.యస్.డి, జాతీయ విద్యా విధానం డ్రాఫ్ట్ కమిటీ కార్యదర్శి డా.షకీలా శంసు అన్నారు. అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ, సెంటర్ ఫర్ ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో నిర్వహించిన ప్రత్యేక ప్రసంగాల కార్యక్రమంలో 'జాతీయ విద్యా విధానం-2020 ద్వారా ఉన్నత విద్య, దూర విద్యా విధానంలో మార్పులు' అనే అంశంపై ఆమె ప్రసంగించారు. ఉన్నత విద్యా విధానంలో ఆన్‌లైన్ కోర్సుల అభివృద్ధికి డిజిటల్ రిపాజిటరీలో మూక్స్ ద్వార క్రెడిట్-ఆధారిత గుర్తింపు ఓడీఎల్‌నీ విస్తరించడానికి ప్రయత్నిస్తున్నట్టు ఆమె తెలిపారు. వర్సిటీ వీసీ కె.సీతారామారావు, వర్సిటీ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్ప చక్రపాణి, రిజిస్ట్రార్ ప్రొ.ఎ.వి.ఆర్.ఎన్. రెడ్డి, సికా డైరెక్టర్ డా. కె.శ్రీదేవి మాట్లాడారు. వర్సిటీ అన్ని విభాగాల డైరెక్టర్లు, డీన్స్, అధ్యాపక, సిబ్బంది ఉద్యోగ సంఘాల నాయకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.


డిమాండ్ల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మల్లేష్, లింగన్న మాదిగ, తదితరులు

వర్గీకరణ బిల్లును ఆమోదించాలి

పంజాగుట్ట, మార్చి 5(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా పోరాడుతామని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా(టీ.ఎం.హెచ్. డి)గౌరవ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.మల్లేష్ మాదిగ, అధ్యక్షుడు మొండికత్తి లింగన్న మాదిగలు అన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన టీఎంహెచ్‌డీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ అంబేద్కర్ అభయహస్తం పథకం కింద రూ. 12లక్షలు ఇవ్వాలని, రైతు బీమాను రూ.10లక్షలకు పెంచాలని, మాదిగ, ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, మంత్రి వర్గంలో, నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యం కల్పించాలన్నారు. గతప్రభుత్వం తమను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా తమకు సముచిత స్థానం కల్పిస్తుందని ఆశిస్తున్నామన్నారు. త్వరలో అన్ని జిల్లాలో పర్యటించి గ్రామస్థాయి నుంచి సంఘాన్ని బలోపేతం చేసి నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలో త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. అనంతరం పాత కమిటీని రద్దు చేస్తూ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధికార ప్రతినిధిగా ఎం.కొమురయ్య మాదిగ, కార్యనిర్వాహక అధ్యక్షులుగా నర్సింహులు మాదిగ, కుశనపల్లి రవి, ఎస్. శామ్యూల్, ఉపాధ్యక్షులుగా ఎర్రా ఆంజనేయులు, కె.రాజు, బి.రమేష్ ఎన్నికయ్యారు. సమావేశంలో నాయకులు బి.నాగలక్ష్మి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంగీలాల్ నాయక్

'మహబూబాబాద్ ఎంపీ టికెట్ లక్ష్మీనారాయణ నాయక్‌కు ఇవ్వాలి'

పంజాగుట్ట, మార్చి 5(ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ ఎంపీ టికెట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్‌కు కేటాయిస్తే అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని లంబాడ హక్కుల పోరాట సమితి(ఎల్.హెచ్.పీ.ఎస్) ఏక్ మత్రో వ్యవస్థాపక అధ్యక్షుడు వాంకుడోతు మంగీలాల్ నాయక్ అన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సమితి మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు తెజావత్ రవీందర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ గడిచిన 25 సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని, ఆయన భార్య లకావత్ దనవంతి ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేశారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జిగా పనిచేశారని, గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించారని, అధిష్ఠానం యశస్విని రెడ్డికి టికెట్ ఇవ్వగా ఆమె గెలుపుకోసం కృషి చేశారన్నారు. పార్లమెంటు పరిధిలో 35 మండలాలు,792 లంబాడ తండాలు ఉన్నాయన్నారు. ఆయనకు టికెట్ ఇస్తే ఐదు లక్షల మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. సమావేశంలో సమితి నాయకులు రవి, మోతీలాల్ నాయక్, నాగేందర్ నాయక్, వీరన్న, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



జలమండలి జీఎం, డీజీఎంతో సమావేశమైన ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

● ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

బౌద్ధనగర్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): వేసవికాలంలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయంలో మారేడుపల్లి జలమండలి జనరల్ మేనేజర్ వినోద్, డీజీఎం కృష్ణ, అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పరిధిలో రోజుకు 25.50 ఎంజీడీల మంచినీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేశామన్నారు. వేసవికాలంలో మంచినీటి సరఫరాలో లోటులేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అడ్డగుట్ట, మెట్టుగూడ, తార్నాక, సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో సుమారు 195 పవర్ బోర్లును ఏర్పాటు చేశామని, అవి ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. మేనేజర్లు అన్విత్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

తలసాని వెంకటేశం యాదవ్‌కు నివాళి

రెజిమెంటల్‌బజార్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): తన తండ్రి, మోండా మార్కెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు తలసాని వెంకటేశం యాదవ్ 16వ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం మోండా మార్కెట్‌లో ఉన్న వెంకటేశం యాదవ్ విగ్రహానికి సోదరులు నర్సింగ్‌యాదవ్, శంకర్‌యాదవ్, మహేష్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, స్కైలాబ్ యాదవ్‌లతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌లోని వ్యాపారులు, కార్మికులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీతాఫల్‌మండిలో కార్పొరేటర్ సామల హేమ పర్యటన

బౌద్ధనగర్, మార్చి5(ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి, మేడిబావిలో మంగళవారం కార్పొరేటర్ సామల హేమ పర్యటించి స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి, డ్రైనేజీ, పారిశుధ్యం తదితర సమస్యలపై స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. స్థానికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ అన్విత్, బీఆర్ఎస్ నాయకులు రాజుసుందర్ తదితరులు పాల్గొన్నారు. వేసవికాలంలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ సామల హేమ జలమండలి మేనేజర్ వినోద్, డీజీఎం కృష్ణలు కోరారు. కార్పొరేటర్ వారిని కలిసి పెండింగ్ సమస్యలపై చర్చించారు.

కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ బీ బ్లాక్ అధ్యక్షురాలిగా లతాకిషన్‌సింగ్



లతా కిషన్‌సింగ్

బౌద్ధనగర్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ బీ బ్లాక్ అధ్యక్షురాలిగా సీతాఫల్‌మండి మేడిబావికి చెందిన లతా కిషన్‌సింగ్ నియమితులయ్యారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు సునీతారావు ఆదేశాల మేరకు నియామకపత్రాన్ని సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షురాలు పి.కవిత, లతాకిషన్‌సింగ్‌కు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, పేదప్రజల సమస్యలను పరిష్కారిస్తానని లతాకిషన్‌సింగ్ తెలిపారు. తనను బీ బ్లాక్ అధ్యక్షురాలిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు, సికింద్రాబాద్ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



ఐవీఎఫ్ తెలంగాణ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసగుప్తా నుంచి నియామకపత్రాన్ని అందుకుంటున్న బెలిదే రవికుమార్

సికింద్రాబాద్ జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడిగా బెలిదే రవికుమార్

బౌద్ధనగర్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) అధ్యక్షుడిగా బౌద్ధనగర్‌కు చెందిన బెలిదే రవికుమార్ నియమితులయ్యారు. ఈమేరకు నియామకపత్రాన్ని ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసగుప్తా రవికుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వైశ్యులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. తనతోపాటు ప్రధాన కార్యదర్శిగా కె.శ్రీనివాస్, అడిషనల్ జనరల్ సెక్రటరీగా కల్వ సంతోష్, కోశాధికారిగా గుండా శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నార్ల నారాయణ, ఉపాధ్యక్షుడిగా గుండా నవీన్, పీఆర్‌ఓగా జి.సంతోష్ నియమితులయ్యారని ఆయన తెలిపారు.



ర్యాలీలో సీతాఫల్‌మండి ఆర్యసమాజ నిర్వాహకులు

ఘనంగా మహర్షి దయానంద సరస్వతి ద్విశత జయంతోత్సవాలు

బౌద్ధనగర్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఆర్యసమాజ సంస్థాపకుడు మహర్షి దయానంద సరస్వతి ద్విశత (200)వ జయంతోత్సవాలు మంగళవారం సీతాఫల్‌మండి ఆర్యసమాజంలో ఘనంగా జరిగాయి. సీతాఫల్‌మండి ఆర్యసమాజం నుంచి నామాలగుండు, శ్రీదేవీ నర్సింగ్‌హోమ్, వారాసిగూడ మీదుగా దేశభక్తి గీతాలతో, యజ్ఞ వైశిష్ట్యాన్ని వివ్నవిస్తూ శోభాయాత్రను నిర్వహించారు. ప్రధాన వక్తగా వేదమిత్ర ముఖ్యఅతిథిగా పాల్గొని మహర్షి దయానంద సరస్వతి చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీతాఫల్‌మండి ఆర్యసమాజం కార్యదర్శి గంగాధర్ ఆర్య, కార్యవర్గసభ్యుడు డి.మల్లయ్య, చెన్నప్ప, వైదిక విద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యారంగానికి ప్రభుత్వ ప్రాధాన్యం

● మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

తిరుమలగిరి మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ప్రాధాన్యత ఇస్తుందని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం బొల్లారంలో 4.4 కోట్ల వ్యయంతో నిర్మించిన (జిల్లా విద్య శిక్షణ కేంద్రం) డైట్ కళాశాల భవనాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పౌరులను విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయుల కేంద్రమిదని. డైట్ కాలేజి మాదిరిగానే బీఈడి శిక్షణ కేంద్రం కూడా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. డైట్ కాలేజి నేరెడ్‌మెట్ నుంచి బొల్లారంకు రావడం వల్ల నేషనల్ కౌన్సిల్ డెకరేషన్ కోల్పోయిందని తిరిగి రికగ్నిజేషన్ వచ్చేందుకు తాను కృషి చేస్తానని చెప్పారు. శాంతి భద్రతల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్‌కు ఉన్న ఇమేజ్ దెబ్బ తినకుండా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. రానున్న వేసవి కాలంలో హైదరాబాద్ నగరంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని ఈ మేరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎక్కడైనా నీటి ఎద్దడి ఉంటే తమ అధికారులకు గాని, తమకు గాని ప్రజలు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమములో ఎంపి అనిల్‌కుమార్ యాదవ్, ప్రిన్సిపల్ సయ్యద్ హసన్, టీపీసీసీ కార్యదర్శి కే.నరసింహన్, అరవింద్, బాల్‌రాజ్, జయ ప్రకాష్, డీఈఓ రోహిణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మారేడ్‌పల్లి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): కులవృత్తులకు అధునాతన సాంకేతికను జోడించి బీసీ కులాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ సిఖ్‌విలేజ్ మడ్‌ఫోర్ట్ దోబీఘాట్‌లో బుధవారం 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మోడ్రన్ మెకనైజ్డ్ లాండ్రీ యూనిట్స్‌ను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, షాదనగర్ ఎమ్మెల్యే శంకర్‌తో కలిసి ప్రారంభించారు. వీరు దోబీఘాట్ ప్రాంగణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐదువందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కులవృత్తులు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా మారాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి బసవరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఐఏఎస్ కమిషనర్ బి.బాల మాయాదేవి, వాషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ ఎండీ చంద్రశేఖర్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి జి.ఆశన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ వెన్నెల, బొల్లు కిషన్, కొత్త సంజీవ రెడ్డి, ఎస్.వెంకటేష్, భరత్, ఒకటి, రెండు యూనిట్లకు సంబంధించిన రజక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ, శ్రీచైతన్య జూనియర్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

● విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం



విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంకు వినతి పత్రం ఇస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ తదితరులు

తార్నాక, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షలు ప్రారంభం కాక ముందే అడ్మిషన్లు తీసుకుంటున్న నారాయణ, శ్రీచైతన్య, ఇతర జూనియర్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ మంగళవారం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా శ్రీచైతన్య, నారాయణ జూనియర్ కాలేజీలు నింబంధనలను తుంగలో తొక్కి, ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నాయని, విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులను ఒత్తిడికి గురిచేస్తున్న ఇటువంటి కాలేజీలపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు.

ప్రభుత్వం టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ పోస్టులను పెంచాలి

● అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్ బాలిగ

తార్నాక, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ వంటి వృత్తి నైపుణ్య కోర్సుల్లో శిక్షణ తీసుకున్న నిరుద్యోగ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 నోటిఫికేషన్లలో టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ పోస్టులను పెంచాలని తెలంగాణ టైప్‌రైటింగ్ షార్ట్‌హ్యాండ్ అండ్ కంప్యూటర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్ బాలిగ అన్నారు. ఈ మేరకు మంగళవారం తార్నాకలోని అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టైపిస్ట్, స్టెనోగ్రాఫర్‌ల పోస్టుల భర్తీలో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తరహాలోనే రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ పోస్టుల సంఖ్యను పెంచి వృత్తి నైపుణ్య కోర్సుల్లో శిక్షణ తీసుకుని సర్టిఫికెట్‌లు పొందిన నిరుద్యోగ విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో ముందుంటా

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

రాంగోపాల్‌పేట్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం పీజీ రోడ్డులోని డిమ్మీ పాన్ షాప్ నుంచి జవహర్‌నగర్ వరకు 32లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వీడీసీసీ రోడ్డు పనులను బేగంపేట్ కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల ఖర్చుతో పీజీ రోడ్డులో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అత్తిలి శ్రీనివాస్‌గౌడ్, కొశికె కిషోర్ కుమార్, వీరాంజనేయ స్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ వంకమామిడి ప్రవీణ్, ధర్మకర్త సంజయ్ పాల్గొన్నారు.

రేపు కాంట్రాక్ట్ అధ్యాపకుల రాష్ట్రస్థాయి సదస్సు

తార్నాక, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ గురువారం 'చలో ఉస్మానియా' కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలంగాణ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా.పరుశురాం తెలిపారు. మంగళవారం తెలంగాణ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. సదస్సుకు సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి, ప్రొ.హరగోపాల్, ప్రొ. కోదండరాం హాజరవుతారని తెలిపారు.

వాటర్‌బోర్డు మహిళా ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం



ఉచిత వైద్య శిబిరంలో వాటర్ బోర్డు ఉద్యోగులు

హైదరాబాద్ సిటీ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపథ్యంలో వాటర్‌బోర్డు ఉద్యోగినులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రి, వాటర్‌బోర్డు ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఈ మెడికల్ క్యాంప్‌ను ఎండీ సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 140 మందికి పైగా మహిళా ఉద్యోగులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. వీరికి బీపీ, షుగర్, ఈసీజీ, ఎముక, కంటి చూపు, దంత తదితర పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కిమ్స్ ఆస్పత్రి వైద్యుడు డా.శశిధర్ రెడ్డి, క్యాంపు కోఆర్డినేటర్ సురేష్, బోర్డు మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వ్యక్తి మృతి

తిరుమలగిరి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఓ వ్యక్తి రోడ్డుపై పడిపోయి మృతి చెందిన సంఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారం లకడవాలాకు చెందిన రాబర్ట్ (50) వృత్తి రీత్యా పెయింటర్‌గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే మంగళవారం ఫుల్‌గా మద్యం సేవించి బొల్లారం బజార్‌లో రోడ్డు మీద పడిపోయాడు. అక్కడికక్కడే మృతి చెందగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ మార్చురీకి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు మొదట గుర్తుతెలియని మృతదేహంగా భావించారు. తర్వాత బంధువుల ద్వారా గుర్తుపట్టారు. కేసు దర్యాప్తులో ఉంది.

కదులుతున్న రైలు నుంచి జారిపడి..

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): కదులుతున్న రైలులో నుంచి ప్రమాదవశాత్తు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మరణించిన ఘటన మేడ్చల్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ - మనోహరాబాద్ రైల్వే స్టేషన్ మార్గమధ్యలో గుర్తుతెలియని 30ఏళ్ల వ్యక్తి రైలు పట్టాల సమీపంలో పడి ఉండగా సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి జేబులో సికింద్రాబాద్- నాందేడ్ వైపు వెళ్లే రైలు టికెట్ ఉందని గుర్తించారు. రైలులో ప్రయాణం చేసే సమయంలో డోర్ నుంచి కిందపడగా విద్యుత్ స్తంభానికి తగిలి కింద పడి అక్కడికక్కడే చనిపోయి ఉండవచ్చని రైల్వే పోలీసులు భావిస్తున్నారు. మృతుని కడుపులో బండరాయి గుచ్చుకుపోగా అవయవాలు బయటికి చీల్చుకొని వచ్చాయని పోలీసులు తెలిపారు. మృతుడు క్రీమ్ రంగు ప్యాంట్, ఎరుపు, నలుపు రంగు గీతలు గల చొక్కా ధరించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి

పద్మారావునగర్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): రక్తదానం చేయటానికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎస్‌పీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.హేమలత అన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధి సర్దార్ పటేల్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగానికి చెందిన అధికారులు, విద్యార్థులు, గాంధీ ఆస్పత్రి వైద్య సిబ్బంది సహకారంతో మంగళవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం హేమలత మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి, వారి విలువైన ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. కళాశాలకు చెందిన ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, ఇతర విద్యార్థులు 75 మందికి పైగా రక్తదానం చేసి, వారి సేవా నిరతిని చాటుకొన్నారు. శిబిరంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అమరనాథశర్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే.బాబు, బి.రాజశేఖర్, తెలుగు విభాగం అధ్యక్షులు రమేశ్, పరిపాలన అధికారి జి.రాహుల్ గాంధీ పాల్గొన్నారు.

ఓయూ ఆర్ట్స్ కళాశాల అభివృద్ధికి కృషి

తార్నాక, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ప్రొ.అర్జున్‌రావు కుతాడి అన్నారు. మంగళవారం ఆయన ఓయూ ఆర్ట్స్ కళాశాలలోని తన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులు జేఆర్ఎఫ్, నెట్ అర్హత సాధించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

విద్యాదాత... స్ఫూర్తి ప్రదాత

● సామాజిక సేవలో విశ్రాంత ఉద్యోగి

● వీధి బాలలకు చేయూత

సనత్‌నగర్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): ఆయన సాధారణ జీవితం గడుపుతున్న విశ్రాంత ఉద్యోగి. సమాజం కోసం ఏదైనా చేయాలన్న తపనతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బాటసారులు, పేదలకు అన్నదానం, వీధి బాలలకు విద్యా సాయం, పుస్తకాల పంపిణీతో పాటు పలు సమాజ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. సనత్‌నగర్ డివిజన్ బీకే గూడలో నివసించే పార్థసారధి కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందారు. బీకే గూడ పార్కు వద్ద మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదట్లో 50 నుంచి 60 మందికి భోజనం అందించగా, ప్రస్తుతం దాదాపు 300 మంది కడుపు నింపుతున్నారు. ఎస్ఆర్‌నగర్ సీనియర్ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన పార్థసారథి, పేదల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. తోటి వారిని కలుపుకొని విస్తృతస్థాయిలో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈయన సేవాతత్పరతను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డు అందించింది. వారి కోసం తన ఇంటి ఆవరణలో కొంతభాగాన్ని ప్రాథమిక విద్యాకేంద్రం కోసం కేటాయించారు. రోజూ సాయంత్రం పూట వారి కోసం తరగతులు నిర్వహిస్తున్నారు. సొంత ఖర్చుతో తినుబండారాలు, అల్పాహారం అందిస్తున్నారు.

సామాజిక సేవలో తృప్తి : పార్థసారధి



సీనియర్ సిటిజన్ కౌన్సిల్ సభ్యులు, దాతల సహకారంతో ఈ నెలలో చలివేంద్రం, ఉచిత భోజన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. రోజూ 500 నుంచి 700 మందికి అన్నదానం చేస్తున్నాం. సామాజిక సేవలో భాగంగా పుట్టిన రోజు, పెళ్లి రోజు, వివాహ వేడుకలు నిర్వహించుకునే వారు విరాళాలు అందిస్తున్నారు. దాతల సహకారంతో ఎక్కువ మంది ఆకలి తీర్చే ప్రయత్నం చేస్తున్నాం. స్నేహితులు, మిత్రుల సహకారంతో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, నోట్ పుస్తకాలు, దుస్తులు, బ్యాగులు అందిస్తున్నాం.



మధ్యాహ్న భోజన కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ సీజే ఎన్‌వీ. రమణ (ఫైల్)



అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని (ఫైల్)



చిన్నారులకు పుస్తకాల పంపిణీ (ఫైల్)

కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసరావుకు డి.లిట్ ప్రదానం



హైదరాబాద్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావుకు ప్రతిష్ఠాత్మక డి.లిట్ లభించింది. భారతీయ భాషలకు, సాహిత్యానికి విశేష సేవలందించినందుకు, అకాడమీని అభివృద్ధి పథంలో నడిపినందుకు గాను ఈ డిగ్రీ ప్రదానం చేస్తున్నట్లు మహేంద్రకర్మ విశ్వవిద్యాలయం ప్రకటించింది. ఛత్తీస్‌గఢ్ జగదల్పూరులోని ఈ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, శ్రీనివాసరావుకు డి.లిట్ ప్రదానం చేశారు.

అన్ని పార్టీలు బీసీలకు 9 ఎంపీ సీట్లు కేటాయించాలి



సమావేశంలో అభివాదం చేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

బర్కత్‌పుర, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 9 ఎంపీ సీట్లు కేటాయించాలని, లేదంటే ఆ పార్టీల భరతం పడతామని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ జనగణనలో కులాల వారీగా బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం గత బడ్జెట్‌లో 2 వేలా 150 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించి బీసీలకు అన్యాయం చేసిందన్నారు. 75 కోట్ల బీసీ జనాభాకు ఆ నిధులు ఏ మూలకు సరిపోవని అన్నారు. దేశంలో బీసీ యువజన సంఘాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే కర్ణాటక, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి, యూపీ, బిహార్ రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేశామని మిగతా రాష్ట్రాల కమిటీలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జాతీయస్థాయిలో ఫీజురీయింబర్స్‌మెంట్ స్కీమ్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు నీల వెంకటేష్, సుధాకర్ ముదిరాజ్, రామకృష్ణ, కృష్ణయాదవ్ పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న మేడి పాపయ్య మాదిగ

మాదిగలకు మూడు ఎంపీ స్థానాలను కేటాయించాలి

బర్కత్‌పుర, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఎన్నికల్లో మూడు ఎంపీ స్థానాలను మాదిగలకు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ డిమాండ్ చేశారు. వరంగల్, నాగర్‌కర్నూల్, పెద్దపల్లి స్థానాలను అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మాదిగ యువసేన రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. యువసేన రాష్ట్ర కో-ఆర్డినేటర్ మంచాల యాదగిరి మాదిగ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన పాపయ్య మాట్లాడూతూ ఎంపీ స్థానాల సాధనకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు పులిజాల గెల్వయ్య, యాదయ్య, మేడి రమణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

క్రాఫ్ట్ టీచర్ పోస్టులను భర్తీ చేయాలి: యాదస్వామి

హైదరాబాద్ సిటీ, మార్చి5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న క్రాఫ్ట్ టీచర్, క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ క్రాఫ్ట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తిప్పారపు యాదస్వామి సీఎంను కోరారు. రాష్ట్రంలో గత 30ఏళ్లలో 9సార్లు జరిగిన డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో ఒక్కసారి కూడా క్రాఫ్ట్ టీచర్ లేదా ఇన్‌స్ట్రక్టర్ పోస్టులను ప్రకటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లోనైనా క్రాఫ్ట్ టీచర్, క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులను ప్రకటించి, నిరుద్యోగ క్రాఫ్ట్ టీచర్లను ఆదుకోవాలని సీఎంకు ప్రజాభవన్‌లో విజ్ఞప్తి చేశారు.

మహా శివరాత్రి సందర్భంగా... ఏడుపాయలకు 113 ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

చాదర్‌ఘాట్. మార్చి 5(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రిని పురస్కరించుకుని ఆర్టీసీ హైదరాబాద్ సిటీ రీజియన్ సీబీఎస్ నుంచి ఏడుపాయలకు 113 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు రీజినల్ మేనేజర్ వరప్రసాద్ తెలిపారు. ఈనెల 7 నుంచి 11వతేదీ వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆయన వివరించారు. 7వ తేదీన 8 బస్సులు, 8న 20 బస్సులు, 9న 40 బస్సులు, 10న 40 బస్సులు, 11న 5 బస్సులను నడపడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. ఏడుపాయలకు వెళ్లే భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

టైప్ రైటింగ్, షార్ట్‌హ్యాండ్ పరీక్షా ఫలితాలు విడుదల

● 7వ తేదీలోగా రీ వాల్యుయేషన్‌కు అవకాశం

కుషాయిగూడ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి బోర్డు (ఎస్‌బీటీఈటీ) ఆధ్వర్యంలో గత జనవరిలో నిర్వహించిన టైప్ రైటింగ్, షార్ట్‌హ్యాండ్ పరీక్షల ఫలితాలు సోమవారం రాత్రి విడుదలయ్యాయి. అభ్యర్థులు ఎస్‌బీటీఈటీ.తెలంగాణ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఫలితాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అదేవిధంగా రీ వాల్యుయేషన్, ఆన్సర్ షీట్ కాపీలు కావాల్సిన వారు ఈ నెల 7లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌బీటీఈటీ సెక్రటరీ పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాధానపత్రాల నకలు కోసం ఒక్కో సబ్జెక్టుకు రూ.100, రీ వాల్యుయేషన్ కోసం సబ్జెక్టుకు రూ.750 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. కాగా, జూన్‌లో నిర్వహించే టైప్ రైటింగ్/షార్ట్‌హ్యాండ్ పరీక్షల కోసం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు.

అర్ధరాత్రి తర్వాత తీవ్ర శబ్దకాలుష్యంపై పిటిషన్

హైదరాబాద్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ తాడ్‌బండ్ ప్రాంతంలో బంటియా గార్డెన్స్, ఇంపీరియల్ గార్డెన్స్ ఫంక్షన్ హాళ్ల ద్వారా అర్ధరాత్రి 12 తర్వాత కూడా తీవ్రమైన శబ్దకాలుష్యం జరుగుతోందని మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్‌కు చెందిన అడిషనల్ చీఫ్ ఇంజినీర్ జే సతీశ్ భరద్వాజ హైకోర్టుకు లేఖరాశారు. ఈ లేఖను సుమోటోగా స్వీకరించిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ ధర్మాసనం.. ఈ వ్యవహారంపై వివరాలు తెలియజేయాలని అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్‌కు మంగళవారం ఆదేశాలు జారీచేసింది. అలాగే ఈ పిటిషన్‌లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డును ఇంప్లీడ్ చేస్తూ ఉత్తర్వులిచ్చింది. కేవలం రూ.10 వేలు జరిమానా వేసి వదిలేస్తే పరిస్థితులు ఏమీ మారవని ధర్మాసనం వ్యాఖ్యానించింది. శబ్దకాలుష్య నియంత్రణకు 2010లో జారీచేసిన జీవో నం.170 నిబంధనలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని.. పదోతరగతి పరీక్షలు ఉన్న నేపథ్యంలో చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశాలు జారీచేసింది. తదుపరి విచారణ ఈ నెల 7కు వాయిదా వేసింది.

వాటర్‌ప్లాంట్ల జలచౌర్యంపై పిటిషన్..

ప్రభుత్వ అండర్‌గ్రౌండ్ వాటర్ పైప్‌లైన్ నుంచి వాటర్‌ప్లాంట్ యజమానులు నీటిని చోరీ చేస్తున్నారని పేర్కొంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. కాచిగూడ శ్మశానవాటిక వద్ద శిల్పా వాటర్‌ప్లాంట్ యజమానులు ప్రభుత్వ పైప్‌లైన్ నుంచి నీటిని చోరీచేస్తున్నారని ఉస్మాన్‌గంజ్‌కు చెందిన మొహమ్మద్ సల్మాన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనికి రిజిస్ట్రీ నంబర్ ఇవ్వకపోవడంతో రెగ్యులర్ నంబర్ ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. వాటర్‌ప్లాంట్ యజమానులు సహా మున్సిపల్, జీహెచ్‌ఎంసీ, నీటిపారుదల, పోలీసుశాఖలు, జిల్లా కలెక్టర్‌కు వివరణ ఇవ్వాలని నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణ నాలుగువారాలకు వాయిదాపడింది.



మాదాపూర్‌లోని మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్‌లో 'మైండ్‌స్పేస్ పవర్‌టాక్స్' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న భారత మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్